# స్వాములు! ఏమిటీ పని!?

చావా రామకోటి

స్వామి సచ్చిదానంద బ్రహ్మచారి అరెస్టయ్యాడు.

డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రాజు స్వామివారిని అరెస్ట్ చేయటానికి ఎంతో శ్రమించవలసి వచ్చింది. స్వామివారికి రాష్ట్రంలో పెద్దసంఖ్యలో భక్త బృందం వుంది ధనికులూ, గొప్పగొప్ప వ్యాపారులూ, పెద్ద అధికారులూ... ఇంకా చాలామంది. అలాటి స్వామిపై ఏ సాక్షాధారాలు లేకుండా చేయివేస్తే పెద్ద ఆందోళన లేచే అవకాశం వుంది. అది వేరే విధమైన మలుపుతీసుకుని రాష్ట్రంలో శాంతి భద్రతలకు భంగం వాటిల్లవచ్చు. అందుకే ఇన్‌స్పెక్టర్ రాజు కేసును ప్రతికోణం నుండి పరిశీలించి, సాక్ష్యాలను సేకరించి, తన పరిశోధనలో తిరుగులేని కేసుగా తయారుచేసి, అప్పుడు స్వామివారిమీద చేయివేశాడు. అప్పటికీ ఈ చర్య రాష్ట్రంలో ఎంతో అలజడికి కారణం అయింది. రాజు ఇటు ప్రజలనుండి, అటు అధికారులనుండీ ఎన్నో విమర్శలను ఎదుర్కోవలసి వచ్చింది.

సుజాత సాక్ష్యమే ఈ కేసుకు జీవం-పట్టుకొమ్మ. మొదట్లో ఎందుకో కాని ఆమె ఏ విధమైన సహకారమూ, సమాచారమూ అందివ్వలేదు. రాజుచేసిన ప్రశంసాపూర్వకమైన కృషి చక్కని ఫలితాన్నిచ్చింది. సుజాతలో ధైర్యం చోటుచేసుకుంది. నిజంతో నిర్భయంగా బయటకు వచ్చింది. సుజాత చెప్పిన సమాచారం ఎంతో ఆసక్తికరంగా వుంది. కేసుకు కొత్తవెలుగు వచ్చింది.

ఆశ్రమం చాలా ప్రశాంతంగా వుంది.

పచ్చనిచెట్లు, ఆశ్రమం మధ్యనుండి ప్రవహించే పిల్లకాలువ, పవిత్రత కొట్టవచ్చినట్లు కన్పించే ఆ ఆశ్రమం శాంతి నిలయంలా వుంది.

స్వామి సచ్చిదానంద బ్రహ్మచారికి దాదాపు నలభై ఐదు సంవత్సరాల వయసు ఉంటుంది. కాని స్వామి వారి పచ్చటి శరీరఛాయ, పుష్టికరమైన దేహదారుఢ్యం, గంభీరమైన మోము వయసు పది సంవత్సరాలు తగ్గించాయి. స్వామివారి ఆశ్రమంలో శిష్యులకంటే, శిష్యురాండ్రే ఎక్కువ. ఓ నలభై పైగానే ఉన్నారు. స్వామివారి సేవలకు, సపర్యలకు శిష్యురాండ్రనే ఎక్కువ వినియోగించుతారా ఆశ్రమంలో. భక్తబృందానికి పర్ణకుటీరాలు స్వామివారి ప్రశాంతపద — చిన్మయానందంగా వుంటుందా ఆశ్రమం.

స్వామివారు ఓ రోజు తన శిష్యులతో తన దైనందిక సంచారం నుండి తిరిగివస్తూ అనసూయ అనే ఆమెను తీసుకువచ్చారు. తనశిష్యుల సహాయంతో అప్పుడు ఆమె అపస్మారక స్థితిలో వుంది. ఆశ్రమంలో లభించిన చక్కని సపర్యలతో ఆమె మామూలు మనిషయింది.

అనసూయ అనాథ—కాని ఎంతో అందంగా వుంటుంది.

ముచ్చటైన ముఖం, సుందరమైన శరీర సౌష్ఠవం, మగవాడు తన దృష్టిని ఆమెనుండి మరల్చలేని అన్ని హంగులూ ఆమెవద్ద కొల్లలుగా వున్నాయి. ఇంతటి సృష్టిసౌందర్యాన్ని, అందునా రక్షణలేని స్త్రీని ఈ లోకం ఎప్పుడు వదిలేసింది. ఈ సంఘంలోని ఉన్నత స్థానంలో ఉన్నవాడు మొదలుకొని, కూటికిలేని వాడి వరకూ ఆమెను తమ కబంధ హస్తాలలో ఇరికించుకోవాలని యధాశక్తి తమతమ ప్రయత్నాలు చేశారు. తమ ఉక్కు కౌగిళ్ళలో నలిపి వేయాలని చూశారు. కాని ఈ సమాజంలో కుళ్ళును ఎదిరించి పోరాడి, అలసి సొలసి, ఓ మైదానంలో స్పృహ తప్పి పడిపోయింది. ఆమె ఆశ్రమంలోకి తేబడిన నాటి అపస్మారకస్థితి అదే.

ఆ నిర్మలమైన వాతావరణంలో మరికొంత కాలం దొర్లిపోయింది.

ఒకరోజు ఎవరో అమ్మాయివచ్చి 'స్వామివారు పిలుస్తున్నారని' అనసూయకు చెప్పింది.

పదహారు సంవత్సరాల వయసుంటుందా అమ్మాయికి. ఇంతచిన్న వయసులో ఆఅమ్మాయి ఆశ్రమంలో ఎందుకుందో అనసూయకు అర్థం కాలేదు. ఆమెను చూస్తుంటే ఏదో తెలిని ఆత్మీయత మెదిలింది. అందుకే మళ్ళీ మళ్ళీ కళ్ళు ఇంత చేసి చూసుకుని మరీ చూసిందా యువతివైపు. నాలుగుగజాల గుడ్డ చుట్టుకుని పొంగే శరీరానికి. ఉబికిన అవయవాల నీడలు బయటకు కనిపిస్తున్నాయి. నిండైన రొమ్ములను చాలీచాలని ఆ గుడ్డ పూర్తిగా దాచలేకపోతూంది. ఇంతచేసి కన్నులలో చిత్రమైన కాంతులు మెరుస్తున్నాయి. చిరుగాలికి ఆమె ఉంగరాల ముంగురులు గజిబిజిగా అల్లుకుంటున్నాయి. అధరంపై చిరునవ్వు జోరాడుతోంది.

"ఏమిటలా చూస్తున్నారు?" అంది సిగ్గుపడుతూ,

"నీ పేరేమిటి?"

"సుజాత"

"బుద్ధుడు ఆరాధించిన కన్యపేరు కదూ?"

"కావచ్చు"

"ఈ ఆశ్రమంలోకూడా సుజాతవేనా?"

"నాకు తెలియదు"

"అంటే?"

"అందరితో పాటే ఈ ఆశ్రమంలో నేనూ ఒక సేవికను"


"ఎవరికి?"

"భగవంతుడికి — ఆయన పేరుతో స్వామివారికి!"

ఆ మాటలోని చిన్నమెలిక అనసూయలో ఏదో అనుమానం లేపింది. ఆలోచనలో మునిగి, పరధ్యానంగా వుండే మళ్ళీ సుజాతే గుర్తుచేసింది— "స్వామివారు రమ్మన్నారని".

"మంచిది—వెళదాం పద".

**అనసూయ వెళ్ళింది. ఏం జరుగుతుందో అని సుజాత భయపడింది. సాధారణంగా మధ్యాహ్న వేళకల్లా స్వామివారి సేవనుండి తిరిగి వచ్చే అనసూయ, ఆ రోజు పొద్దుపోయేదాకా రాలేదు. సుజాత కలవరపడింది.**



అనసూయ [illegible]

"నేనోమాటడగనా?" మళ్ళీ సుజాతే అంది.

"అభ్యంతరమేముంది?" అంది అనసూయ

"అక్కాచెల్లెళ్ళ మధ్య మర్యాదలు పాటించే అవసరం ఉండదు కదూ?"

"ఉండదు"

"మనమలావుంటే మీకేమైనా అభ్యంతరమా?" సందేహంగా అనసూయవైపు చూసింది సుజాత

అనసూయ ఒక్కక్షణం ఆగి, నవ్వుతూ చేతులు చాసింది.

"అక్కా" అంటూ అనసూయ అక్కున చేరిపోయింది. సుజాత. ఏదో తెలియని ఆనందంతో పెనవేసుకపోయారిరువురూ. ఆప్యాయంగా ఒకరినొకరు తడుముకున్నారు. ఇద్దరూ ప్రాణస్నేహితులయ్యారు.

స్వామివారి దర్శనమయింది [illegible] దర్శించేశాక,

[illegible] లభించిన స్వామివారు ఉన్న

ఉపన్యాసం ఇచ్చారు అంతా మౌనంగా విన్నది అనసూయ. స్వామివారి దర్శనానంతరం ఆ ఆశ్రమవాసులు ధరించేవస్త్రాలు అనసూయకూ ఇచ్చారు ఆశ్రమంలో నివసించేవారు వాటిని ధరించి వుండటం అక్కడి సాంప్రదాయం.

స్వామివారిని చూస్తే ఎంతో దైవచింతన కలవాడులా అనిపించాడు అనసూయకు. కాని— అప్పుడప్పుడూ మాత్రం 'రాధేశ్యాం-రాధేశ్యాం' అంటూ వివసుడై, ధారాళమైన శృంగారం మాట్లాడేవారు దీనివలన ఆశ్రమంలోవున్న శిష్య బృందం కొన్ని అపమార్గాలకు గురిఅయ్యే అవకాశముండేది

నాలుగు గజాల చీర కట్టుకోవటం అనసూయకు చాలాకష్టమయింది. బలమైన ఆమెశరీరాని ఆ చీర పూర్తిగా దాచలేకపోయింది. బిగువైన ఆమె రొమ్ములు ఆదాలీచాలని చీరతో స్వాతంత్ర్య పోరాటం చేశాయి. అనసూయ సిగ్గుతో బయటకు కూడా వచ్చేదికాదు. ఎక్కువగా దైవచింతనలో గడపాలనుకునేది. కాని సుజాతకిది గిట్టేదికాదు. పైగా అప్పుడప్పుడూ అనసూయను హేళనచేసేది.

సుజాత రోజూ లేవగానే కాలకృత్యాలు తీర్చుకుని, శుచిగా స్నానమాడి. స్వామివద్దకు పూజకు పూలుతీసుకువెళ్లేది. ఆతరువాత ఆశ్రమమంతా తిరుగుతూ, శిష్యులతో కబుర్లాడుతూ, ఎగతాళి చేస్తూ, చమత్కారంగా ఏడిపిస్తూ కాలంగడిపేది.

ఓరోజు స్వామివారినుండి కబురొచ్చింది అనసూయకు. దైవప్రార్థన ముగించుకుని త్వరత్వరగా వెళ్ళింది.

అర్ధనిమీలిత నేత్రుడై శయనించివున్నారు స్వామివారు.

పాదాలకు నమస్కరించింది అనసూయ.

"ఆలస్యం చేశావేం బిడ్డా"

"దైవప్రార్థనలో వుండగా స్వామివారి ఆజ్ఞ విన్నాను. అందుచేత..."

"ప్రార్థనానంతరం బయలుదేరావన్నమాట"

"క్షమించండి స్వామీ"

"ఫర్వాలేదు ఆలస్యం సత్సంకల్పంతో జరిగింది. ఇందులో క్షమించాల్సింది ఏమీలేదు. విద్యుక్త ధర్మాన్ని నెరవేర్చావు. మనం మానవమాత్రులం. తప్పులు చేస్తూవుంటాం. జీవితంలో వాటిని సరిదిద్దుకునే అవకాశంకూడా మనకు ఆ దయామయుడు ప్రసాదించాడు"

మౌనంగా వింది అనసూయ.

"ఎందుకు పిలిచానో తెలుసా?"

తల అడ్డంగా ఊపింది అనసూయ.

"ఇలాకూర్చో" కాళ్ళపక్కన చోటు ఇచ్చాడు స్వామి. కూర్చుంది అనసూయ

"కాళ్ళుపట్టు" అన్నాడు స్వామి ఓరగాచూస్తూ. ఆవిధంగానే చేయసాగింది.

"దైవచింతన బాగా సాగుతూందా?"

"తమదయవలన"

"కాదు—ఆ పరమాత్ముని దయవలన"

కొంచెంసేపు కాళ్ళుపట్టింతరువాత ఇక "వెళ్ళు బిడ్డా" అన్నాడు.

తిరిగి పాదాలకు నమస్కరించి. బయటకు వచ్చింది. ఆరోజునుండీ అనసూయ నిర్వర్తించవలసిన విధులలో అదొకటి. రోజూ ఆమేవెళ్ళేది.

ఒకనాడు వెళ్ళటం కొంచెం ఆలస్యం అయింది.

"ఆలస్యం అయిందేం?"

"క్షమించండి స్వామీ"

"మనమంతా భగవంతుని బిడ్డలం. ఆయనొక్కడే మనని క్షమించటానికి అర్హుడు" స్వామివారు ఉపదేశిస్తున్నారు.

మౌనంగా వింటూ, కాళ్ళుపడుతూంది.

దగ్గరగా రమ్మన్నాడు. పక్కకుతిరిగి భుజాలు వత్తుతున్నాడు.

"వచ్చి చాలాసేపయింది. ఇక వెళతాం" అనుకుంది అనసూయ.

ఊహించని విధంగా ఆమె భుజాలు పట్టుకుని దగ్గరగా గుంజుకున్నాడు స్వామివారు.

ఈ హఠాత్పరిణామానికి అనసూయ క్షణం అవాక్కయింది. వెంటనే ఒక్కసారిగా విదిలించుకొని లేచి నిలబడింది.

ఇహలోక సుఖాలకూ, తుచ్ఛవాంఛలకూ అతీతులనుకునే స్వామిసచ్చిదానంద బ్రహ్మచారిలో ఇంతటి నీచపాలోచనా?—నిర్మలంగా, పవిత్రంగా కనిపించే స్వామివారిలో ఇంత అపవిత్రభావాలా?? స్వామివారిలో ఇలాటి అసహ్యకరమైన తలపులుంటాయని అనసూయ కలలోకూడా ఊహించలేదు!!?

స్వామివారు లేచి కూర్చుని. అనసూయవైపు


మీ తెలివితేటలు ఉపయోగించుకోండి

రు. 40,000

విలువచేసే బహుమతులు గెలవండి

1వ బహుమతి : కలర్ టీవీ లేదా రూ. 7500/- నగదు.
2వ బహుమతి : బ్లాక్ & వైట్ టీవీ లేదా రూ. 2500/- నగదు.
3వ బహుమతి : టేప్ రికార్డర్ లేదా రూ. 1000/- నగదు.
సమాధాన బహుమతి : ఏవన్ మిక్సర్ రూ. 280/- తగ్గింపు రేటుపైన లేదా 2 బ్యాండ్ ట్రాన్సిస్టర్ రూ. 180/




"మీ అభిమాన సినీతారను ఎంపిక చేయండి" అన్న పోటీలో పాల్గొని విలువైన బహుమతులు గెలుచుకోండి.
ఇది అమ్మకాల ప్రోత్సాహక పథకం. భారత దేశమంతటా మా ఏవన్ మిక్సర్ గ్రైండర్‌ని ప్రజాదరణ పొందేట్లు చేయడమే దీని ధ్యేయం.
మీరు చేయవలసినది
ప్రక్కనిచ్చిన, సంఖ్యలతో కూడిన ఫోటోలలో అత్యంత ప్రజాదరణగల హీరోను ఎంపిక చేసుకుని 1వ, 2, 3వ స్థానాలను నిర్దేశించండి. ఇదే మోస్తరుగా స్త్రీ తారలను కూడా ఎంపిక చేయండి.

నిబంధనలు : ఒక కుటుంబంవారు ఒకే ఒక ఎంట్రీని పంపుకోవాలి. ఎంట్రీని తెల్లకాగితం మీదగాని లేదా పోస్ట్ కార్డ్ మీదగాని పంపుకోవచ్చు. మీరు చేసిన మంచి సూచనలకు బహుమతులు లభిస్తాయి, ఫలితాలు వెలువడిన వెంటనే గెలుపొందిన వారికి తెలియజేస్తాము మేనేజ్‌మెంట్ వారిదే అంతిమ నిర్ణయం. 15 దినాలలో మీ ఎంట్రీని పంపుకోండి మీ చిరునామా ఇంగ్లీషులోగాని లేదా హిందీలో రాయండి.

NATIONAL TRADING COMPANY
POST BOX NO. 2715 KAROL BAGH NEW DELHI-5



## ముద్దు

"సార్, మీ భార్య అర్జెంట్‌గా మిమ్మల్ని ఫోన్‌లో ముద్దు పెట్టుకోవాలనుకుంటుందట పిలుస్తున్నారు" అంది లిల్లీ, ఆఫీసర్ అప్పారావుతో.

"నేను చాలా బిజీగా వున్నా; నువు తీసుకుని నాకివ్వు" అన్నాడు అప్పారావు.

-ఎమ్. రజనీ శకుంతల (హైదరాబాద్

క్రూరంగా చూశాడు

"స్వామీ! ఇక శలవ్" అందామనుకుంది. కానీ ఇంతలో—

"బిడ్డా! ఇటురా" అని పిలిచాడు స్వామి

కొంచెం దగ్గరగా వెళ్ళింది.

"భగవంతుని చేరటానికి నిర్వికారమైన భక్తి ఒక్కటే మార్గం కాదు"

నిశ్శబ్దంగా అటువైపు చూసింది

"ఇహలోక సుఖాలను, శరీరవాంఛలనూ అనుభవించుకుంటూ కూడా భగవానునిలో ఐక్యం కావచ్చు"

అసహ్యం వేసింది అతని వేదాంత ధోరణి చూస్తుంటే

"భగవంతుడు దయామయుడు మనం ఎంతటి ఘోరమైన తప్పుచేసినా, క్షమించే ఆర్ద్రిత ఆయనకుంది. మనం చేసే ప్రయత్నాలలో చిన్న చిన్న పొరపాట్లు దొర్లవచ్చు దానికి ఆయన క్షమిస్తాడుకూడా నీవు దేవుని నిష్కల్మషంగా ప్రార్థిస్తావు-ఆరాధిస్తావు ఆయన ప్రసన్నుడైనాడు. నిన్ను సుఖపెట్టమని ఆ దేవుడే నన్ను ఆదేశించాడు. అందుకే..." ఊర్ధ్వలోకాలకేసి చూస్తూ ఉపదేశం కొనసాగిస్తూనేఉన్నాడు

మాట్లాడకుండా బయటకు నడిచింది అనసూయ. స్వామివారు వెనుక నుండి అలాగే కన్నార్పకుండా చూస్తున్నాడామెవైపు

కుటీరం చేరగానే 'అక్కా' అంటూ ఆప్యాయంగా దగ్గరగా వచ్చి, గంభీరంగా వున్న అనసూయను చూసి ఆగిపోయింది సుజాత.

లోపలికి వెళ్ళగానే అడిగింది 'ఏం జరిగిందక్కా' అని

స్వామి చెప్పిన వేదాంతసారంతో పాటు, జరిగిందంతా సుజాతతో చెప్పింది.

"నేను మొదటే చెప్పాగా అక్కా" అంది సుజాత నిర్వికారంగా.

"ఏమని చెప్పావ్?" ఆతృతగా అడిగింది అనసూయ

"భగవంతుని పేరుతో స్వామివారికి ఎక్కువ సేవ చేయాల్సి వుంటుందని" ఆనాడు సుజాత అన్నమాటల అర్థం అనసూయకు ఇప్పుడు గోచరించింది.

మరునాడు అనసూయకు బదులు సుజాత వెళ్ళింది స్వామివారి సేవకు.

"నువ్వెందుకొచ్చావ్?" అని కోప్పడ్డారు స్వామి. లాలనగా మాటాడి, స్వామివారిని శాంతింపజేసింది. తెల్లవారి స్వామివారి సేవకు అనసూయనే పంపమని ఆజ్ఞ జారీ చేయబడింది.

అనసూయ వెళ్ళింది ఏం జరుగుతుందో అని సుజాత భయపడింది. సాధారణంగా మధ్యాహ్న వేళకల్లా స్వామివారి సేవనుండి తిరిగి వచ్చే అనసూయ, ఆరోజు రాత్రి పొద్దుపోయే వరకూ రాలేదు సుజాత కలవరపడింది. అలాగే కుటీరంలో అనసూయ కోసం ఎదురు చూస్తూ కూర్చుంది. రాత్రి పదకొండు గంటలవేళ అనసూయ మెల్లగా కుటీరం చేరింది ఆమె ముఖం వాడిపోయి, ఎంతో విచారంగా వుంది. చెక్కిళ్ళపై ఎండిపోయిన కన్నీటి చారలు, అతి సూక్ష్మ దృష్టిని దాటిపోని పెదవులపై చిన్నచిన్న గాట్లు, చాలీచాలని చీరలో పూర్తిగా దాగని వక్షంపై ఏవో మరకలు-వాడి ఒరిగిపోయే పూవును పోలి వుందామె.

సుజాతకు వెంటనే అర్థం అయింది జరిగిందేమిటో? దేవుని పేరుతో జరిగే ఈ అన్యాయాలకు అంతమే లేదా? స్వామిని చంపేద్దామన్నంత ఉక్రోషం పొంగిందామెలో?

"సుజాతా! ఎందరినుండో, ఎన్నాళ్ళనుంచో కాపాడుకుంటూ వచ్చింది, ఈనాడు దాన్ని స్వామి వలన కోల్పోయాను"

సుజాతకు ఆమెను ఎలా ఓదార్చాలో తెలియలేదు.

* * *

సుజాత లేచేసరికి ఆశ్రమం అంతా గోలగా వుంది. అనసూయ కుటీరం ముందు భక్తులంతా గుంపుగా వున్నారు. ఆత్రుతగా అటువైపు పరుగెత్తింది—అంతే! కెవ్వున కేక!!

అనసూయ ఆత్మహత్య చేసుకుంది.

ఈ కుళ్ళుకు అందని లోకాలకు వెళుతున్నందుకు ఆమె ముఖం నిర్మలంగా వుంది. ఇన్‌స్పెక్టర్ రాజు రాగానే ఆ ప్రదేశాన్నంతా క్షుణ్ణంగా పరిశీలించాడు. ఆ స్థలంలో కేసుకు ఉపకరించే ఆధారాలేమీ లభించలేదు.

స్వామివారి వాఙ్మూలం కూడా నమోదు చేయబడింది. "పాపం అమాయకురాలు!!! ఎన్నో కష్టాలు పడింది, అపస్మారక స్థితిలో ఆశ్రమానికి తెచ్చాం. ఊర్ధ్వ లోకాల గురించి, భక్తి మార్గం గురించి ఎంత ఉపదేశించినా తలకెక్కలేదు. ఐహిక వాంఛలూ, ఇహలోక కోరికలూ త్యజించలేకపోయింది. ఆ పాప పంకిలానికి దూరం కాలేక ప్రాణత్యాగం చేసింది. ఊర్ధ్వ లోకాలలోనైనా ఆమె ఆత్మ శాంతించుగాక!" ఎన్నెన్నో నీతి వాక్యాలు వల్లించారు స్వామివారు, గొర్రెల్లా తలూపారు, స్వామివారికి వత్తాసుగా శిష్యులు.

దుఃఖం దిగమింగుకోలేక వెక్కుతూ ఉన్న సుజాత, రాజు దృష్టిలో పడింది. అంతే! ఎన్నో విధాలుగా నచ్చచెప్పి, అనునయ పరిచి, అసలు విషయాన్ని వెలికి తేవటంలో రాజు కృతకృత్యుడయ్యాడు

ఫలితమే—స్వామి సచ్చిదానంద బ్రహ్మచారి అరెస్టు.

ఇలాంటి గోముఖ వ్యాఘ్రాలు సంచరిస్తున్నంత కాలమూ, అనసూయలకు ఈ ఆపదలు తప్పవేమో!?

కోఆపరేషన్ —పండరినాథ్

